ప్రజాశక్తి

బుధవారం 20 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కౌలు రైతులకు అరకొర రుణాలు

- స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అమలుకు బ్యాంకుల నిరాకరణ
- రుణ లక్ష్యం రూ.188 కోట్లు
- ఖరీఫ్‌లో ఇప్పటికి ఇచ్చింది రూ.30 కోట్లే..

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

"కౌలు రైతులందరికీ పంట సాగు హక్కు ధృవీకరణ పత్రం (సిసిఆర్‌సి)లు మంజూరు చేస్తాం. పంట రుణాలూ ఇస్తాం" అని ప్రభుత్వం చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయి. కృష్ణాజిల్లాలో అత్యధికంగా 70 శాతం విస్తీర్ణంలో వ్యవసాయ భూములను సాగు చేస్తున్న రెండు లక్షల మంది కౌలు రైతుల్లో మూడో వంతు మందికే ప్రభుత్వం సిసిఆర్‌సిలు మంజూరు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కృష్ణాజిల్లాలో 70,500 సిసిఆర్‌సి కార్డులు లక్ష్యం కాగా, అగస్టు 19 నాటికి 57,369 మంజూరు చేశారు. అయితే సిసిఆర్‌సిలు మంజూరైన కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు నిరాకరిస్తున్నాయి. అరొకరగా రుణాలిచ్చి చేతులు దులుపుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే 2025-26 వ్యవసాయ సీజన్లో కౌలు రైతులకు రూ.188 కోట్లు రుణ లక్ష్యం పెట్టుకోగా, కేవలం 5,752 మందికి రూ.30 కోట్లు మాత్రమే రుణాలు మంజూరయ్యాయి.

బ్యాంకుల కొర్రీలు ఇలా

ఉంగుటూరు మండలం వేంపాడుకు చెందిన వి.కోటిరెడ్డి మూడు ఎకరాలు, చుట్టగుంటకు చెందిన బండి ఏడుకొండలు మరో మూడు ఎకరాలు కౌలు పొలంలో వరి సాగు చేస్తున్నారు. వారు సాగు చేస్తున్న విస్తీర్ణం మొత్తానికి పంట సాగు హక్కు ధ్రువీకరణ పత్రం (సిసిఆర్‌సి)లు మంజూరయ్యాయి. వి.కోటిరెడ్డి ఆత్కూరు ఇండియన్ బ్యాంక్ బ్రాంచిలో, బండి ఏడుకొండలు ఉంగుటూరు కెనారా బ్యాంకు బ్రాంచిలో గత ఏడాది రూ.లక్ష రుణం తీసుకుని చెల్లించారు. ఈ ఏడాది తిరిగి ఆయా బ్యాంకులకు రుణానికి దరఖాస్తు చేసుకున్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరం వరి పంట పెట్టుబడికి రూ.40 వేల చొప్పున మూడు ఎకరాలకు రూ.1.20 లక్షలు బ్యాంకు రుణం మంజూరు చేయాలి. అయితే గతేడాది ఈ (మిగతా 8లో)

బుడమేరు వరదలపై

పుకార్లు షికార్లు

- భయాందోళనలో సింగ్‌నగర్ వాసులు
- కంటిమీద కునుకు కరువు
- కొందరు సామాన్లు సర్దుకుని బయట ప్రాంతాలకు పయనం
- బోట్లపై స్పష్టత కరువు
- విఎంసి కమిషనర్, ఎంఎల్ఎ విరుద్ధ ప్రకటనలు

ప్రజాశక్తి - విజయవాడ : గత అనుభవాల దృష్ట్యా బుడమేరు ప్రాంత ప్రజలు భీతిల్లుతున్నారు. బుడమేరుకు మళ్లీ వరద వస్తోందని సోషల్ మీడియా, కొన్ని న్యూస్ ఛానళ్లలో పుకార్లు షికార్లు చేస్తుండటంతో సింగ్‌నగర్ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఓవైపు బుడమేరుకు వరద వస్తోందనే ప్రచారం, మరోవైపు మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో సింగ్‌నగర్ వద్ద బుడమేరు వంతెన సమీపంలో భారీ ట్రాలీలపై నాలుగు బోట్లను దించడం ప్రజల భయాందోళనలకు కారణమయ్యాయి. అంతేగాక బుడమేరు వంతెన వద్దకు తీసుకొచ్చిన బోట్ల విషయంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మధ్య సమన్వయం లేకపోవడం కూడా గందరగోళానికి కారణం అవుతోంది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా బోట్లను తీసుకొచ్చినట్లు విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ప్రకటించగా, బుడమేరు వంతెన వద్ద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్కను తొలగించడానికి తీసుకొచ్చినట్లు సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమా వెల్లడించారు. గత ఏడాది సెప్టెంబర్లో సంభవించిన బుడమేరు వరదలో అటు ప్రాణాలను, ఇటు ఆస్తులను తీవ్రంగా నష్టపోయిన రోజులను ప్రజలు అప్పుడే మర్చిపోయే పరిస్థితిలేదు. ఈ నేపథ్యంలో వదంతులు, పుకార్ల నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం నుండి ముందస్తు జాగ్రత్తలో భాగంగా అన్నట్లు పలువురు ఇళ్లల్లో సామాన్లను సర్దుకుని వేరే ప్రాంతాలకు కూడా తరలివెళ్లారు. రాత్రి వరకు సింగ్‌నగర్ ప్రాంతంలో ఎక్కడ ఒకరిద్దరు కూడినా బుడమేరు వరద అంశంపైనే చర్చ సాగింది. అధికార యంత్రాంగం కూడా నోరుమెదపకపోవడంతో ప్రజలు ఆందోళన చెందారు. పలు రాజకీయ, ప్రజాసంఘాల నేతలు ఇరిగేషన్, పోలీసు, విఎంసి (మిగతా 2లో)





బ్యారేజికి మళ్లీ వరద

- ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 4.92 లక్షల క్యూసెక్కులు
- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- నేడు 6 లక్షలకుపైగా చేరే అవకాశం

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : ప్రకాశం బ్యారేజీ వద్ద కష్ణా నదికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో బ్యారేజి వద్ద ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 4,92,357 క్యూసెక్కులుగా ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ జలాశయాల నుంచి వస్తున్న వరద నీటితో శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఈనేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టు 10 క్రస్ట్ గేట్లను ఎత్తి 5.5 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుండి దిగువకు వరద నీటిని విడుదల చేశారు. తెలంగాణలోని ఖమ్మంతోపాటు ఎన్టీఆర్ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా కట్టలేరు, మునేరు, వైరా ఏరులకు పెరిగిన వరద ప్రవాహం కష్ణా నదిలో కలుస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజీ వద్ద గంట గంటకు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 3.67 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం బ్యారేజీని తాకగా (మిగతా 2లో)

బ్యారేజీకి మళ్లీ వరద

(మొదటి పేజీ తరువాయి)

ఇరిగేషన్ అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. మధ్యాహ్నం 4.32 లక్షల క్యూసెక్కులకు వరద చేరింది. రాత్రి 10 గంటలకు బ్యారేజీ వద్ద 13.6 అడుగుల నీటిమట్టంతో వరద ఉధతి కొనసాగింది. రాత్రి 10 గంటల సమయానికి 4 లక్షల 92 వేల 357 క్యూసెక్కులకు ఇన్‌ఫ్లో చేరింది. ఎగువ నుంచి బ్యారేజీకి చేరిన నీటిని సముద్రంలోకి, కాల్వలకు విడుదల చేస్తున్నారు. 4 లక్షల 87 వేల 508 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి, 4,333 క్యూసెక్కుల నీటిని కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు, 516 క్యూసెక్కుల నీటిని కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు విడుదల చేస్తున్నారు. మొత్తంగా కాల్వలకు 4,849 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. బ్యారేజి వద్ద వరద ప్రవాహం అర్ధరాత్రికి 5 లక్షల క్యూసెక్కులకుపైగా చేరనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. బ్యారేజీ 70 గేట్లలో విజయవాడ వైపున గల 67వ నెంబర్ గేటుకు సాంకేతిక సమస్య తలెత్తిన నేపథ్యంలో.. మిగతా 69 గేట్లను పైకి ఎత్తి వచ్చిన వరద ప్రవాహాన్ని వచ్చినట్లుగా దిగువకు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రకటించారు. బుధవారానికి సుమారు 6 లక్షల క్యూసెక్కులకుపైగా వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం లింగాలపాడు గ్రామ కాపురస్తులు బొల్లినేని లక్ష్మీ బాలాజీ తండ్రి శ్రీనివాసరావు చెందిన ఒరిజల్ లింక్ డాక్యుమెంట్లు పోయినవి. చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో ఆర్.ఎస్.నెం. 80/1లో య.2.75 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. లింక్ డాక్యుమెంట్లు నెం. 7119/2015, 6602/2018. ఆగస్టు 17వ తేదీ ఆదివారం నాడు నందిగామ కృష్ణ బలిజ నగర్ లోని తన ఇంటి నుండి గాంధీ సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం బైక్ పై వస్తుండగా మార్గమధ్యంలో లింక్ డాక్యుమెంట్లు జారిపోయినవి. సదరు లింక్ డాక్యుమెంట్లు దొరికిన వారు సెల్ నెం. 96763 36020కు ఫోన్ చేసి అందజేయగలరు. లేదా నందిగామ పోలీస్ స్టేషన్లో అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:
1. మెస్సర్స్ ఎస్.ఎల్.ఎస్. ఫార్మా, ప్రొప్రయిటర్: బొగ్గవరపు సుగంధి, షాప్ నెం. 23-జిఎస్/19,20, వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ, గొల్లపూడి, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521225. **2. శ్రీమతి బొగ్గవరపు సుగంధి (ఋణగ్రహీత),** తండ్రి: మురళి కుంచపర్తి, ఫ్లాట్ నెం. 102, డి.నెం. 16-170/1, సాయి టవర్స్, మౌలానగర్, ఆంధ్ర హాస్పిటల్స్ దగ్గర, గొల్లపూడి, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521225. **3. శ్రీ బొగ్గవరపు శ్రీనివాస రావు (హామీదారు),** తండ్రి: బి. సుబ్బారావు, ఫ్లాట్ నెం. 102, డి.నెం. 16-170/1, సాయి టవర్స్, మౌలానగర్, ఆంధ్ర హాస్పిటల్స్ దగ్గర, గొల్లపూడి, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521225.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ బొగ్గవరపు శ్రీనివాసరావు కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 19.01.2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 23.12.2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీ చేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తేలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 19.01.2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

1వ ఐటమ్: సేల్ డీడ్ నెం. 1754/2015 ప్రకారం వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ మొదటి అంతస్తులో ఉన్న వాణిజ్య షాప్ నెం. 1బి-132.

షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ ఏరియాలోని గొల్లపూడి గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 188/1 మరియు 534/1. **హద్దులు: తూర్పు:** బొమ్మసాని కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర:** తాడంకి రోబెలమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** నేషనల్ హైవే రోడ్డు అభివృద్ధి కోసం పంచాయతీకి కేటాయించిన ఆస్తి, **ఉత్తరం:** వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆస్తి. పైన పేర్కొన్న నాలుగు హద్దుల మధ్య విస్తీర్ణం 12,532.08 చదరపు గజాల స్థలంలో అవిభాజ్య ఉమ్మడి వాటా 21.00 చదరపు గజాలు లేదా 17.56 చదరపు మీటర్ల స్థలం.

షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ లోని మొత్తం విస్తీర్ణంలో "వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ" అని నిర్మించబడిన వాణిజ్య సముదాయం మొదటి అంతస్తులో ఉన్న షాప్ నెం. 1బి-132, అసెస్‌మెంట్ నెం. 8394, డి.నెం. 23-1బి/132. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఈ షాప్ మరియు షాప్ నెం. 1బి-131 మధ్య ఉన్న ఉమ్మడి గోడ, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఈ షాప్ మరియు షాప్ నెం. 1బి-133 మధ్య ఉన్న ఉమ్మడి గోడ. పైన పేర్కొన్న నాలుగు హద్దుల మధ్య 516.0 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా షాప్ 171.00 చదరపు అడుగుల కామన్ ఏరియా మరియు సముదాయంలోని అన్ని ఉమ్మడి మరియు సౌలభ్య హక్కులతో సహా.

2వ ఐటమ్: సేల్ డీడ్ నెం. 1753/2015 ప్రకారం వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న వాణిజ్య షాప్ నెం. జిబి-58.

షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపూడి గ్రామంలోని ఆర్.ఎస్.నెం. 188/1 మరియు 534/1. **హద్దులు: తూర్పు:** బొమ్మసాని కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర:** తాడంకి రోబెలమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** నేషనల్ హైవే రోడ్డు అభివృద్ధి కోసం పంచాయతీకి కేటాయించిన ఆస్తి, **ఉత్తరం:** వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆస్తి.

షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ లోని మొత్తం విస్తీర్ణంలో "వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ" అని నిర్మించబడిన వాణిజ్య సముదాయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న షాప్ నెం. జిబి-58, అసెస్‌మెంట్ నెం. 8320, డి.నెం. 23-జిబి/58. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** మెట్ల మార్గం, **పడమర:** సెట్‌బ్యాక్ కోసం వదిలిపెట్టిన ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఈ షాప్ మరియు షాప్ నెం. జిబి-59 మధ్య ఉన్న ఉమ్మడి గోడ. పైన పేర్కొన్న నాలుగు హద్దుల మధ్య 516.0 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా షాప్, 171.00 చదరపు అడుగుల కామన్ ఏరియా, మరియు సముదాయంలోని అన్ని ఉమ్మడి మరియు సౌలభ్య హక్కులతో సహా.

తేది: 16.07.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కొమ్ము కార్తీక్** S/o. కొమ్ము వెంకటేశ్వరరావు, **వయస్సు:** 21సం॥లు, **నివాసం :** పోలిశెట్టి పాడు గ్రామం, తిరువూరు మండలం, యన్.టి.ఆర్. జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : యన్.టి.ఆర్ జిల్లా, తిరువూరు సబ్ డివిజన్, ఎ.కొండూరు మండలం, పోలిశెట్టిపాడు గ్రామపంచాయితీ యిలాక, పోలిశెట్టిపాడు రెవిన్యూ గ్రామములోని, నాకు ఉన్నటువంటి ఆర్.యస్.నెం.81/8,దాఖలా ప్రతిఫల రహితముగా నీకు సెటిల్ పరుస్తున్న య.0.04 సెంట్లకు అయిన 193.6 చ॥గ॥లకు సరియైన 161.849 చ॥మీ॥ నివేశన స్థలం, **డాక్యుమెంట్ నెం: 3545/2025,** అందు గల తాటి ఆకుల పై కప్పు గల ఇల్లు వగైరాలు గల నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు:** కావూరి బ్రహ్మయ్య గారి స్థలము, **దక్షిణము** : కొమ్ము వెంకటేశ్వరరావు గారి ఇల్లు, **పడమర :** గ్రామపంచాయితీ వారి సిసి రోడ్డు, **ఉత్తరము** : కొమ్ము శేషగిరి రావు గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. No. 560/2022

Between :
తోట నరసమ్మ ... వాది
మరియు
కుంభం బుల్లి బాబు వగైరా ...ప్రతివాదులు
TO,
3వ ప్రతివాది : బొట్టా జ్యోతి, W/o. నాగేశ్వరరావు , R/o. డోర్ నెంబర్. 8/145-1, గొడుగుపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 01.09.2025నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరైమీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)
వాయిదా తేది :01.09.2025

లంకిశెట్టి బాలాజీ
వాది తరపున న్యాయవాది
మచిలీపట్నం
సెల్ నెం. 98482 12612

IN THE COURT OF THE PRINCIPLE JUNIOR CIVIL JUDGE AT NANDIGAMA
OS NO. 36 of 2023

BETWEEN:
Bandaru Srinivasa RAO ..... PLAINTIFF
And
Suryadevara Poornaiah @ others .... Defendants
D-4 Gonela Chandra Kumar., S/o Adi Narayana, Hindu Aged about 41 years, Business, R/o Nandigama Town & Mandal N.T.R. District.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాదులు అయి వుండి ఎన్ని మార్లు దావా నోటీసులు పంపించి యున్నను సమన్లు అమలు జరగనందున పైకోర్టువారు పై ప్రతివాదులకు దావాలో సమన్లు అమలు జరుపుటకు పత్రికా ముఖముగా ప్రచురణ పంపించుట ద్వారా సమన్లు అమలు చేయవలెనని ఆదేశించి యున్నారు. కావున పైన తెలియజేసిన ప్రతివాదులు శ్రీ కోర్టు వారి ముందు హాజరు అవుటకు ది. 29.08.2025 తేదికి వాయిదా వేసి వున్నారు. కావున పై ప్రతివాదులు వాయిదా తేదీన శ్రీ కోర్టుకు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియ చేసుకొనగలరు. లేని యెడల తమ పరోక్షమందు తీర్మానము చేయబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఇట్లు
షేక్ కరిముల్లా, ఎన్.ఆషాలత,
షేక్ సమీర్ బడేమియా, షేక్ జాన్ బాషా
న్యాయవాదులు, నందిగామ
సెల్ : 9949119011

బుడమేరు వరదలపై పుకార్లు షికారు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు ఫోన్లు చేస్తూ, వరద సమాచారం అడిగి తెలుసుకునే పనిలో ఉన్నారు. కొందరు ప్రజలు కూడా ఆయా రాజకీయపార్టీల నాయకులకు ఫోన్లు చేస్తూ విషయం తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఏది ఏమైనా సింగ్‌నగర్ ప్రాంత ప్రజలు మంగళవారం రాత్రి కంటిమీద కునుకు లేకుండా అప్రమత్తంగా ఉన్నారు. ఇటువంటి వ్యవహారంపై జిల్లా, విఎంసి అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక స్పష్టమైన సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

ముందు జాగ్రత్త కోసమే బోట్లు : విఎంసి కమిషనర్

అజిత్ సింగ్‌నగర్ ఫ్లైఓవర్ వద్దన్న బోట్‌లు...కేవలం ముందు జాగ్రత్త చర్యలు కోసం తీసుకొచ్చినవేనని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం.ధ్యానచంద్ర మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. బుడమేరులో ఎటువంటి ప్రమాదం లేదని, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దని సూచించారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అజిత్ సింగ్‌నగర్ వద్ద ఎన్‌డిఆర్ఎఫ్ బోట్లను ముందస్తు జాగ్రత్త చర్యలులో భాగంగా ఏర్పాటు చేశారని కమిషనర్ ధ్యానచంద్ర స్పష్టం చేశారు. వెలగలేరు వద్ద బుడమేరులోకి ఎటువంటి నీరును వదలడంలేదని తెలిపారు. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద గంట గంటకూ పరిస్థితిని అంచనా వేస్తున్నారని తెలిపారు.

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A. S. No. 39/2022

Between :
చలమలశెట్టి గాంధీ ... అప్పెలెంటు
మరియు
చలమలశెట్టి శ్రీనివాసరావు వగైరా ..... రెస్పాండెంట్స్
To,
రెస్పాండెంట్స్ 2,3,4,5 :
R2) కుంభం రాఘవమ్మ, W/o. (లేటు) బుచ్చయ్య, R/o. డోర్ నెంబర్. 19/1-9A, చిలకల పూడిపోస్టు, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
R3) కుంభం పాండురంగారావు, S/o. (లేటు) నరసింహులు, R/o. డోర్ నెంబర్. 19/375, చిలకలపూడి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
R4) కుంభం చిన సుబ్బారావు, S/o. (లేటు) నరసింహులు, R/o. డోర్ నెంబర్ 19/375, చిలకలపూడి, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
R5) కుంభం సరోజిని @ స్వరాజ్య లక్ష్మీ సరోజిని, w/o. (లేటు) పెద సుబ్బారావు, R/o. డోర్ నెంబర్. 19/275, వార్డ్ నెంబర్. 20, చిలకలపూడి, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.

పై నెంబరు అప్పీలులో 2వ, 3వ, 4వ, 5వ రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 29.08.2025 నకు వాయిదా అయియున్నది కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరుపుదురని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

శిర్విశెట్టి నగధర్‌నాథ్
అప్పెలెంటు తరుపున న్యాయవాది
మచిలీపట్నం. సెల్ :94404 23525

ప్రకటన

మా క్లయింటు అయిన తెలంగాణా రాష్ట్రం, మేడ్చల్ జిల్లా కె.పి.హెచ్.బి. హౌసింగ్ బోర్డు, కూకట్పల్లి ఐకాన్ హాస్పటల్, డోర్. నెం: 540/1&2, 6వ ఫేస్ వాస్తవ్యులు అయిన లేటు దండమూడి మధుసూధన రావు గారి కుమారుడు దండమూడి వెంకటకృష్ణారావు గారు ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా... మా క్లయింటు యన్.టి.ఆర్.జిల్లా ఎ.కొండూరు మండలం వల్లంపట్ల గ్రామములో ఆర్.యస్. నెం: 53/2 దాఖలా య. 4.67 సెంట్లు మెరక మామిడి తోటను యన్.టి.ఆర్. జిల్లా ఎ.కొండూరు మండలం వల్లంపట్ల గ్రామ కాపురస్తులు 1. జూపల్లి వెంకటప్పయ్య గారి కుమారుడు జూపల్లి నరసింహారావు మరియు వీరి కుమారుడు 2. జూపల్లి వెంకట దుర్గా సత్యసాయి హనుమాన్ అయ్యన్న రాజేష్ గారల నుండి విక్రయ అగ్రిమెంటు ద్వారా కొనుగోలు చేసి తిరువూరు సబ్ రిజిష్టార్ వారి కార్యాయలములో క్రింది షెడ్యూల్ దాఖలా భూమిని రిజిష్టర్ చేసు కొనుటకు సిద్ధముగా ఉన్నారు. సదరు షెడ్యూల్ భూమిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా లిఖిత పూర్వకంగా న్యాయ వాదులమైన మా ఇద్దరి అడ్రసుకు తెలియపరచగలరని మా క్లయింటు సంజాయిషి తో తెలియజేయడమైనది.

షెడ్యూల్

యన్.టి.ఆర్.జిల్లా ఎ.కొండూరు మండలం వల్లంపట్ల గ్రాములో ఉన్న ఆర్.యస్.నెం:53/2 దాఖలా య. 4.67 సెంట్ల మెరక మామిడి తోటకు హద్దులు: ఉత్తరం: డొంక దక్షణం: దండమూడి వెంకటకృష్ణారావు గారి భూమి తూర్పు: శ్రీకాకుళపు గాబ్రియేలు గారి భూమి పడమర: కాకర్ల టు మల్లేల వైపు వెళ్ళు రోడ్డు
స్థలము: తిరువూరు
తేది: 18-08-2025

ఇట్లు
మొగపర్తి సత్యం
కోట జమలయ్య
న్యాయవాదులు, తిరువూరు
డోర్.నెం:1-55/9,
గుళ్లపల్లి ఎంక్లేవ్ తిరువూరు.
సెల్: 9848449402

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:
ఋణగ్రహీత/హామీదారులు: 1. శ్రీ రఘునాథ్ మద్దులపల్లి, డి.నెం.26-16-4, ఎస్.ఎఫ్-2, సుభాశ్రీ అపార్ట్‌మెంట్స్, ఉయ్యూరు జమీందారి వీధి, గాంధీ నగర్, విజయవాడ, ఏపి-520003. **2. శ్రీ రఘునాథ్ మద్దులపల్లి,** డి.నెం: 41-6-16/ఏ, గంగమ్మ గుడి రోడ్డు, బ్రమరాంబపురం, కృష్ణలంక, విజయవాడ, ఏపీ-520013. **3. శ్రీమతి హేమలత మద్దులపల్లి,** భర్త: రఘునాథ్ మద్దులపల్లి, డి.నెం: 26-16-4, సుభాశ్రీ అపార్ట్‌మెంట్స్, ఉయ్యూరు జమిందారి వీధి, గాంధీ నగర్, విజయవాడ, ఏపి-520003. **4. శ్రీమతి హేమలత మద్దులపల్లి,** భర్త: రఘునాథ్ మద్దులపల్లి, డి.నెం: 41-6-16/ఏ, గంగమ్మ గుడి రోడ్డు, బ్రమరాంబపురం, కృష్ణలంక, విజయవాడ, ఏపి-520013.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మద్దులపల్లి రఘునాథ్ & మద్దులపల్లి హేమలత కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07.03.2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 03.02.2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీ చేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తేలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07.03.2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

స్థిరాస్తికి సంబంధించి - పట్టణ ప్రాంతంలో ఉన్న మూడు పడక గదుల నివాస ఫ్లాట్ వివరాలు: కృష్ణాజిల్లా, విజయవాడ, గాంధీ నగర్, జమీందారి వీధి, ఉయ్యూరు, ఎన్.టి.ఎస్.నెం.911సి, రెవెన్యూ వార్డు నెం.8, బ్లాక్ నెం.30, మున్సిపల్ వార్డు నెం.13, డి.నెం. 26-16-4, సుభాశ్రీ టవర్స్, రెండవ అంతస్తు, ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2 శ్రీ రఘునాథ్ మద్దులపల్లి మరియు శ్రీమతి హేమలత మద్దులపల్లి పేర్ల మీద కలదు. ఈ ఆస్తికి గల హద్దులు:

1వ ఐటమ్ (స్థలం వివరాలు): తూర్పు: ఉయ్యూరు జమీందార్ వీధి @ ఎంపిఎల్ రోడ్డు, **దక్షిణం:** ఇమ్మిడిశెట్టి రవి కుమార్ గారి ఆస్తి, **పడమర:** పి. పుష్పవతి గారి ఆస్తి, **ఉత్తరం:** అవుతుపల్లి వెంకట రమణ గారి ఆస్తి. పైన పేర్కొన్న హద్దుల లోపల 540 చదరపు గజాలు లేదా 493.776 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1/8వ అవిభక్త వాటాలో గల 67.5 చదరపు గజాలు లేదా 56.43 చదరపు మీటర్ల స్థలం.

2వ ఐటమ్ (ఫ్లాట్ వివరాలు): పైన తెలిపిన 1వ ఐటమ్‌లో "సుభాశ్రీ టవర్స్" అనే పేరు మరియు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ వివరాలు: పాత అసెస్‌మెంట్ నెం. 14534ఎఫ్, కొత్త అసెస్‌మెంట్ నెం. 435529, ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2. ఈ ఫ్లాట్ యొక్క ఆర్.సి.సి ప్లింత్ ఏరియా 1180.0 చదరపు అడుగులు, కామన్ ఏరియా 240 చదరపు అడుగులు మరియు పార్కింగ్ 150 చదరపు అడుగులు అన్ని సౌకర్యాలు మరియు సౌలభ్య హక్కులతో గల **ఫ్లాట్ కు గల హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం.

తేది: 16.07.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

కళారూపాల ద్వారా దేశభక్తిని పెంపొందించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: విద్యార్థి దశనుండే పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేందుకు వివిధ కళారూపాలు దోహద పడతాయని ఉయ్యూరు బాలోత్సవ కమిటీ

కన్వీనర్ కొలుసు విశ్వ మోహన్ అన్నారు. కృష్ణాజిల్లా ప్రజానాట్యమండలి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉయ్యూరులో దేశభక్తిని చాటుదాం కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వ పాఠశాల నుండి బాలబాలికలు పాటలు, ఏకపాత్రాభినయం, నృత్యరూపకాలు పోటీలు జరిగాయి. సోమవారం ముగింపు కార్యక్రమంలో విశ్వ మోహన్ పాల్గొని ప్రసంగిస్తూ గతంలో పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు ఉండేవని, ప్రస్తుతం ర్యాంకుల పోటీలో తప్ప విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు కొరవడాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు కాగిత గోపాలకృష్ణ, నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కోసూరి శివ నాగేంద్రం,

ఉయ్యూరు పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంకే బాబు, ఉయ్యూరు జడ్పీహెచ్ హైస్కూల్ హెచ్‌ఎం కరుణాకర్, రంగస్థలం నటుడు నాయుడు బి కీర్తి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండల బాబు ఎస్.కె కాసిం, ఎం హరిబాబు, ఉయ్యూరు మాజీ మున్సిపల్ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

చోరగుడి కాల్వపై డ్రాప్‌ను పునర్నిర్మించాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి: చోరంపూడి కాలవపై శిథిలమైన డ్రాప్‌ను పునర్నిర్మించాలని రైతు సంఘం నాయకులు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తూములు ద్వారా సాగునీరు ప్రవహించేందుకు ఇబ్బందిగా

ఉందని, పంట దిగుబడులపై ప్రభావం కనిపిస్తుందని అన్నారు. డ్రాప్‌ను పునర్నిర్మించి న్యాయం చేయాలని కోరారు. రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ ఘోష్, జి వెంకన్న బాబు, జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : వర్ల

ప్రజాశక్తి-మొవ్వ: మండల పరిధిలోని కోసూరు గ్రామంలో శ్వేతా దేవి కళ్యాణ మండపంలో అధికారుల సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. తాసిల్దార్ కే.మస్తానావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఎ వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కోసూరు గ్రామంలో 34 మంది పెన్షన్లు తొలగించబడగా అందరూ ఒక్కసారిగా తమ సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకురావడం జరిగింది. వికలాంగులు తమ పింఛన్లు తొలగించారని అందరికీ 40 శాతమే వేయడం జరిగిందని మానసిక వికలాంగులు, పక్షవాతం వచ్చిన పింఛన్దారులు తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న అనేక సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురాగా ఆ సమస్యల పట్ల శాసనసభ్యులు ఎంతో శాంతియుతంగా విని సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు, కూటమి నాయకులు దేవినేని రమేష్, మురాల శ్రీనివాసరావు, తులసీదాస్, మండల అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, తాతా నారాయణరావు, మాజీ ఎంపిపి కిలారపు మంగమ్మ, తుమ్మల రాజా పాల్గొన్నారు.

కేన్సర్ రోగులకు ఒపి సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంకాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత క్యాన్సర్ చికిత్సను అందిస్తున్నామని మంగళవారం ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ ఆశాలత తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ ఓపి విభాగాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం, గురువారం క్యాన్సర్ రోగులకు ఉచితంగా ఓపి నిర్వహిస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను వేధిస్తున్న ప్రాణాంతకర వ్యాధులలో క్యాన్సర్ అతి ముఖ్యమైనదని దీనిని ముందుగానే గుర్తించి చికిత్స పొంది ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకోవచ్చు అని అన్నారు. క్యాన్సర్ ముందుగానే గుర్తిస్తే నయం చేయడం చాలా తేలికవుతుందన్నారు. క్యాన్సర్ వ్యాధితో అనేకమంది మహిళలు బాధపడుతూ దూర ప్రాంతాలకు వెళ్ళి చికిత్స పొందుతున్నారని ఇప్పుడు మన మచిలీపట్నంలో క్యాన్సర్ విభాగం ను ఏర్పాటు చేశామని, క్యాన్సర్ చికిత్సకు

మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో అందిస్తున్నామని అన్నారు. క్యాన్సర్ రోగులకు ఎన్టీఆర్ వైద్య సేవా పథకం అందిస్తున్నామన్నారు. క్యాన్సర్ బారిన పడిన మహిళలు, రోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ శ్రీనివాస్, నాయక్, వైద్యశాల ఆర్ ఎం ఓ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల్ని పరిష్కరించండి : వైవిబి

ప్రజాశక్తి-ఉయ్యూరు: సర్పంచుల, ఎంపీటీసీల, జడ్పీటీసీల సమస్యలు, గ్రామీణ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అమరావతిలోని

సెక్రటేరియట్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ప్రతాప్ రెడ్డితో కలిసి సిఎంను వైవిబి కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 70 శాతం భూభాగంలో నివసిస్తున్న మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామాల్లో నెలకొన్ని సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

బందరు హార్బర్‌కు నరసింహారావు పేరు : మంత్రి కొల్లు

తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

శ్రమను నమ్ముకున్న నాయకుడు నడకుదిటి నరసింహారావు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు 74వ జయంతి సందర్భంగా నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నరసింహారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం మంత్రి రవీంద్ర మాట్లాడుతూ నడకుదిటి నరసింహారావు శ్రమను నమ్ముకున్నారని, నీతి నిజాయితీలతో జీవితాంతం బ్రతికారన్నారు. వారి జీవితం తెరచిన పుస్తకం లాంటిదని బందరు నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మార్చిన ఘనత నరసింహారావుకే దక్కుతుందన్నారు. గరాల దిబ్బకు బ్రిడ్జినిర్మాణం, రోడ్ల నిర్మాణం, పల్లెతుమ్మలపాలెం పోలాటితిప్పలో ఉప్పు పరిశ్రమ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. బందరు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది కూడా ఆయనేనన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 55 మంది లబ్దిదారులకు రూ.31,28,233 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, రూ.10 లక్షల విలువైన ఒక ఎల్ఓసీని మంత్రి పంపిణీ చేశారు. అనంతరం బందరుకోట ప్రజానీకం దాహార్తి తీర్చేలా 'సుజలం ఉచిత తాగునీటి ప్లాంట్'ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కొనకళ్ల జగన్నాధరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ , మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబా ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పైపులైను పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-బంటుమిల్లి: ములపర్రు గ్రామము నుండి రామన్నమోడి గ్రామం వరకు రూ.20 లక్షల ముడా నిధులతో పాడైన పివిసి పైపులైన్ పనులకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ , మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ మట్టా ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల కన్వీనర్ కూనపరెడ్డి వీరబాబు, బొర్ర కాశి, బొడ్డు మంగమ్మ, భరత్, చాణిక్య పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో రోడ్లు అధ్వానం

ప్రజాశక్తి-ఉంగుటూరు: మానికొండ జగనన్న కాలనీ బురదమయంగా మారిందని కాలనీ వాసులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. మంగళవారం మానికొండ గ్రామంలోని జగనన్న కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ కాలనీలో గత ప్రభుత్వం

450 మందికి నివేసన స్థలాలు ఇవ్వగా, 300 మంది ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారన్నారు. ఈ కాలనీలో మోకాళ్ళ లోతు బురదలో వెళ్లి రావాల్సి వస్తోందన్నారు. కాలనీలో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల పార్వతీశ్వరరావు, కాలనీ వాసులు కిరణ్, రాంతున్నీసా, రాము, నూరీబేగం, ఖాదర్ బాషా, దాసు తదితరులు పాల్గొన్నారు.

కార్మికురాలికి సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండలం పురిటిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్మికురాలు పల్లెకొండ హేమలతను ముఖ్యమంత్రి చంద్రబాబు సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4 పథకంలో మార్గదర్శకాలుగా పేరు నమోదు చేసుకున్న హేమలత అదే గ్రామానికి చెందిన దళిత మహిళను దత్తత తీసుకొని తన వంతు సహాయం

అందిస్తుంది. మంగళవారం మంగళగిరిలో జరిగిన పి4 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమెను సన్మానించి అభినందించారు.

నేనూ బ్రెస్ట్ కేన్సర్ బాధితురాలినే

మిస్ వరల్డ్ ఓపెల్ సుచాత చౌంగ్‌శ్రీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: తాను కూడా బ్రెస్ట్ కేన్సర్ బాధితురాలినేనని మిస్ వరల్డ్ ఓపెల్ సుచాత చౌంగ్‌శ్రీ అన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని డోకిపర్రుకు మిస్ వరల్డ్ ఓపెల్ సుచాత చౌంగ్‌శ్రీతో పాటు మిస్ ఆసియా కృష్ణ గ్రవిడెస్, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి మంగళవారం విచ్చేశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్), సుధారెడ్డి ఫౌండేషన్ సంస్థల అధినేతలు పురిటిపాటి కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు సంయుక్తంగా రొమ్ము కేన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించే 'పింక్ పవర్ రన్' కార్యక్రమానికి జ్యోతిప్రజ్వలన చేశారు. బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చినప్పుడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని చౌంగ్‌శ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి బాధితుల కోసం ఏపీలో సుధారెడ్డి ఫౌండేషన్‌తో పాటు తాను కూడా పోరాటం చేయటం గర్వకారణంగా ఉందన్నారు. ఈ వ్యాధి పీడితులు తాము ఒంటరి వారనే బాధను పడవద్దన్నారు. తమతో పాటు సుధారెడ్డి ఫౌండేషన్ అలాంటి బాధితులకు వెన్నంటి ఉంటుందన్నారు. ఈ వ్యాధి తొలినాళ్లలోనే నిర్ధారించే వైద్య పరీక్షలతోనే ప్రాణాల్ని కాపాడుకోవచ్చునని సూచించారు. మిస్ ఆసియా కృష్ణ గ్రవిడెస్ డోకిపర్రులో రొమ్ము కేన్సర్‌కు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షలను ప్రారంభించటం ఆనందంగా ఉందన్నారు. సుధారెడ్డి ఫౌండేషన్ వారు మహిళలు బ్రెస్ట్ కేన్సర్ బారిన పడకుండా చేసే సేవలను ఆమె కొనియాడారు. మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి మాట్లాడుతూ 'పింక్ పవర్ రన్' కార్యక్రమాన్ని వచ్చే నెల 28న హైదరాబాదు నెక్లెస్ రోడ్, హుస్సేన్ సాగర్ వద్ద నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో

పింక్ పవర్ రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సుచాత

డోకిపర్రును దత్తత తీసుకుని అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకుంటున్నామని చెప్పారు. ఈ దత్తతతో లక్షలాది మంది పేదలకు మేలు చేకూరనుందన్నారు. గతంలో స్కూల్స్‌కు కావలసిన మౌలిక సౌకర్యాలను తాము అందించామన్నారు. ఉన్నత చదువులకు అవసరమైన సాయం పేదలకు చేశామన్నారు. అనంతరం ప్రపంచ సుందరీమణులు తెలుగు సంప్రదాయ వస్త్రధారణతో స్థానిక భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలం లోని చిట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మచిలీపట్నం పూర్వ విద్యార్థి గోపి కమలాకర్ హైకోర్టు అడ్వకేట్ సుమారు 70 వేల రూపాయలు వెచ్చించి పాఠశాల ఆవరణలో చదును చేసి సుందరీకరించారు. అలాగే మరొక పూర్వ విద్యార్థిని అర్చన అడ్వకేట్ విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు 170 ప్లేట్లు, గ్లాసులు బహూకరించడం జరిగింది. వారిరువురిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె అనిత మరియు ఉపాధ్యాయ సిబ్బంది సన్మానించారు.

26న ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

- విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మీ పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ

మైలవరంలో జరిగే ఎన్టీఆర్ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ ఆరవ మహాసభను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి పిలుపునిచ్చారు. ఆశా వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా కమిటీ సమావేశం నగరంలోని రాణిగారితోట సిఐటియు జిల్లా కార్యాలయంలో పి. జ్యోతి అధ్యక్షతన మంగళవారం జరిగింది. తొలుత యూనియన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ నెల 26న మైలవరంలో జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలో ఆశా వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని

మహా సభల కరపత్రాన్ని విడుదల చేస్తున్న ధనలక్ష్మీ

విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా పట్టణ, గ్రామీణ నివాస ప్రాంతాల్లోని పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆరోగ్యపరమైన సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. పని భారం పెరిగిందని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు ఎదుర్కొనే సమస్యలతోపాటు నేడు వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలనే అంశాపై మహాసభలో చర్చించి తగిన కర్తవ్యాలను రూపొందించటం జరుగుతుందని అన్నారు. జిల్లా మహాసభ అనంతరం రాష్ట్ర మహాసభను కూడా జరిపి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. కమల, జిల్లా నాయకులు కె.బేబీరాణి, జి దయామణి, పి.శ్రావణి, ఎస్.జోత్స్నా, టి. రాజామణి, కె.సైదమ్మ, వై.నాగలక్ష్మి ఎస్.హేమ కుమారి, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌తో మహిళలకు భద్రత

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. వన్‌టౌన్‌లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం "మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ, సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం' జరిగింది. జిల్లా మహిళా అభివద్ధి, శిశు సంక్షేమ. సాధికారత సంస్థ, యుజిసి ఉమెన్స్ స్టడీ సెంటర్, కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటువంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చన్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీవల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం

పెంచుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు సష్టించి అపవాదులు వేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్, మహిళ పథకాలపై అవగాహన పెంచేలా రూపొందించిన పోస్టర్ ను డాక్టర్ రాయపాటి శైలజ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యురాలు రాధాకుమారి, జిల్లా మహిళా, శిశు సంక్షేమం సాధికారత అధికారి షేక్ రుఖ్సానా సుల్తాన్ బేగమ్, మహిళా కమిషన్ కార్యదర్శి అనురాధ, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కష్ణవేణి, కార్యదర్శి, ప్రతినిధి టీ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోండి

- ఎమ్మెల్యే బోండాకు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుల వినతి

ప్రజాశక్తి-విజయవాడ

మహిళలకు ఉచిత బస్సు సందర్భంగా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సహాయం రూ.25 వేలు ప్రకటించాలని సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును సింగ్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్

నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.దుర్గారావు మాట్లాడుతూ.. జీవో 21ను రద్దు చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి,తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్లకు పని భారం తగ్గించాలి

ప్రజాశక్తి - తిరువూరు

అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.సిహెచ్ సుప్రజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియర్ తిరువూరు ప్రాజెక్టు మహాసభ స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సుప్రజా మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు గ్రాడ్యువిటీ చట్టంలో మార్పులు తీసుకురావాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా ప్రకటించేందుకు జీవోను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నూతన

కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.పద్మ, కార్యదర్శిగా కె.నాగమణి, గౌరవ అధ్యక్షులుగా బలగాని వెంకటేశ్వరావు, కమిటీ సభ్యులుగా శ్రీలక్ష్మి, శివకుమారి,సుష్మ, దుర్గా, నజీమా, ఉష, జైశ్రీ, ఎన్.పద్మ, కుమారి, లక్ష్మి కుమారి, నిర్మలకుమారి, ఆదిలక్ష్మి, మంగతాయారు, కె.ఝాన్సీ, ధనలక్ష్మిలు ఎన్నికయ్యారు.

జెవివి తిరువూరు మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - తిరువూరు

జన విజ్ఞానవేదిక (జెవివి) తిరువూరు మండల నూతన అధ్యక్ష, ప్రధానకార్యదర్శిగా పి.శీనయ్య, ఎం.సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం రాత్రి స్థానిక సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జెవివి మండల మహాసభ జరిగింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతోపాటు గౌరవ అధ్యక్షులుగా కె.నరసింహారావు, కె.వి.ఆర్.ఆంజనేయులు, కె.పాపారావు, కోశాధికారిగా ఎస్.డి.సుభాని, ఉపాధ్యకులుగా పి.రామకష్ణ, ఈవి.భర్తకుమారి, విజయ కుమార్, సహాయ కార్యదర్శులుగా డి.సుదర్శన్, కె.లక్ష్మణరావు, భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎస్.కె.యాకుబ్ అలీ, పి.వెంకటస్వామి, ఇ.భరత లక్ష్మీ, పీ.గోపి, బి.కె.నరసింహారావు, ఎస్.జగన్మోహన్ రావు, సమతా కన్వీనర్ ఎస్.ఉషారాణి, కో కన్వీనర్ జె.ధనలక్ష్మి, సిహెచ్. అంజన, యూత్ కన్వీనర్ సురేంద్ర, కోకన్వీనర్ మారేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన వక్తగా జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ వి.రవీంద్ర పాల్గొని మాట్లాడారు.

వరద నీటిని తొలగించండి : సిపిఎం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని జయంతిపురం ఎస్సీ కాలనీలో మోకాళ్ళ లోతు వరదనీరు నిల్వ ఉండటం వలన వ్యాధులు బారిన పడుతున్నారని, ప్రభుత్వం యుద్ధ పాతిపదికన ఎస్సీ కాలనీలో గల వర్షపు నీరును తొలగించి శాశ్వత పరిష్కారంగా వరద నీరు కాలనీలోకి రాకుండా చేయాలని సిపిఎం నాయకులు కోటా కష్ణ, రావెళ్ల శేషు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గ్రామంలో వరద నీటిని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గతంలో భారీ వర్షాల కారణంగా ఇండ్లలోనికి నీళ్ల వచ్చాయని అధికారులు, నాయకులు తాత్కాలికంగా చర్యలు చేపడుతున్నారే గానీ, శాశ్వత పరిష్కారం చేపట్టడం లేదన్నారు. కొద్దిపాటి వర్షానికే ఈ కాలనీలో నీరు నిలిచి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

'బిసి డి'తో నగరాలకు మేలు

- మంత్రి సవిత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

రాష్ట్రంలో నగరాల అభివృదికి సిఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సంక్షేమ, అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్, ఆ సామాజిక వర్గ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ముందు ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు సిఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు, మంత్రి సవితకు కతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, నగరాలను అన్ని విధాలా అభివద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు కతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలకు బిసి -డి ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని ఆదేశించామన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు అందే అవకాశం నగరాలకు కలిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్ మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రిని నగరాల సామాజిక వర్గీయులు సత్కరించారు.

కృష్ణా పరివాహక ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి

- ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ

భారీ వర్షాలు, వరదల కారణంగా నగర పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర కోరారు. ఈ మేరకు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, శ్రీశైలం డ్యామ్ నుండి ఈ నెల 19న (మంగళవారం) ఉదయం నుండి 5.5 లక్షల క్యూసెక్కుల వరద విడుదల అవుతుందని వరద హెచ్చరిక జారీ చేశారు. తద్వారా పులిచింతల డ్యామ్ నుండి కూడా వరద ప్రవాహం పెరుగుతుందని నది కన్జర్వేటర్- కష్ణ అండ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్చరిక జారీ చేశారు. అందుకు అనుగుణంగా, ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఈ నెల 19 నాటికి దాదాపు 5 లక్షల క్యూసెక్కులకు (మొదటి హెచ్చరిక కంటే ఎక్కువ) చేరుకుంటుందని అంచనా. వరద 6 లక్షల క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉన్నందున కష్ణా నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లోకి తరలి రావాలని కమిషనర్ కోరారు. ప్రజలందరూ సిబ్బందికి సహకరించాలని విన్నవించారు.

బైక్ దొంగలు అరెస్టు

ప్రజాశక్తి -మైలవరం

ఇద్దరు ద్విచక్ర వాహన దొంగలను అరెస్టు చేసి మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ సుధాకర్ మంగళవారం తెలిపారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాలు ప్రకారం జి కొండూరు మండలం గంగినేని పాలానికి చెందిన మందగోని నాగ తిరుపతి బాబు, పాలెపుమారేశ్వరరావులు మైలవరం పరిధిలో బైకులను దొంగలిస్తున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నాగ తిరుపతి బాబు, మారేశ్వరరావులను అరెస్టు చేసి వారి నుండి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారిని మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరచగా నేరం రుజువు కావడంతో ఇద్దరికీ జడ్జి ఎం శైలజ మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వరదలపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణానదికి వరద ప్రవాహం ఉధృతంగా ఉన్నందున అధికారులందరూ అందుబాటులో అప్రమత్తంగా ఉండి అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వరద పరిస్థితులపై జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి 4.35 లక్షల క్యూసెక్కుల నీరు కృష్ణానదికి వదిలారన్నారు. ముఖ్యంగా తోట్లవల్లూరు, పెనమలూరు, కోడూరు, నాగాయలంక తదితర మండలాలు, బుడమేరు పరివాహక ప్రాంతంలోని మండలాల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా వారి ప్రధాన కార్య స్థానంలో అందుబాటులో అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని గమనించుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు నియంత్రణకు వచ్చేంత వరకు ఎవరికి ఎటువంటి సెలవులు ఉండవని స్పష్టం చేశారు.ముఖ్యంగా వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, జలవనరులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, సచివాలయ సిబ్బంది అందరూ వరద ఉధతి తగ్గేంతవరకు వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు పైస్థాయి అధికారులకు చేరవేయాలన్నారు. వరద నీరు 6 లక్షల క్యూసెక్కులకు దాటితే లంక గ్రామాల్లోని ప్రజలను తప్పనిసరిగా సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలన్నారు.

నాగాయలంకలో పర్యటిస్తున్న కలెక్టర్ బాలాజీ

ఇందుకోసం అవసరమైన పడవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.పడవలను అవసరమైన ప్రదేశాలకు చేరవేయడానికి కావలసిన ట్రక్కులను, క్రేన్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా తోట్ల వల్లూరు మండలంలో వరద ఉధృతంగా ఉన్నందున, అందుబాటులో ఉన్న 17 పడవలను ఆయా ప్రాంతాలకు తరలించాలన్నారు. లంక గ్రామాల్లో ఈ -పంట నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో వరదల వలన పంట దెబ్బతింటే నష్టం అంచనాలు తయారు చేసేటప్పుడు ఇబ్బంది అవుతుందన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారము, మంచినీరు నమూనాలను సేకరించి సరిగా ఉన్నాయా లేదా సంబంధిత ఆహార తనిఖీ అధికారులు పరీక్షించాలన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు మాట్లాడుతూ రాత్రి సమయంలో వరద నీటి పరిస్థితి ఎలా ఉందో తెలియక కాజ్ వేలు దాటేందుకు కొందరు ప్రజలు ప్రయత్నిస్తుంటారని అక్కడ తప్పనిసరిగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ మోహన్‌రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

నాగాయలంకలో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-నాగాయలంక: నాగాయలంక మండలంలో కలెక్టర్ డికె బాలాజీ మంగళవారం పర్యటించారు. మండల కేంద్రమైన నాగాయలంకలో శ్రీరామ పాద క్షేత్ర ప్రాంతాన్ని సందర్శించి అక్కడ వరద నీటి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్కడ తహసిల్దారు, జలవనరుల శాఖ ఇంజనీర్లు, మత్స్యశాఖ అధికారులతో కాసేపు వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద ఉధతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ పంటులో బయలుదేరి ఎదురు మొండికి వెళ్లి అక్కడ గొల్లమందకు వెళ్లే మార్గంలో తెగిపోయి పునరుద్ధరించిన 700 మీటర్ల రహదారిని పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దారు ఆంజనేయ ప్రసాదు, ఎంపీడీవో ప్రవీణ్, జలవనరుల శాఖ డిఈ గణపతి, ఏఈ రవితేజ, పంచాయతీరాజ్ ఏఈ సురేష్ బాబు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు సునీత పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటేలో దీక్షిత్ ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి: ఒంగోలులోని పర్వతరెడ్డి ఆనంద్ మినీ స్టేడియంలో ఆదివారం జరిగిన సిద్దార్థ కరాటే డో అకాడమీ నిర్వహించిన కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి సుమారు 500 మంది పైన విద్యార్థులు పాల్గొన్నారు. అందులో పాల్గొన్న కొమ్మారెడ్డి విద్యార్థి టి.దీక్షిత్ (4 వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరచి పది సంవత్సరాల లోపు కటా విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు. విద్యార్థిని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ శోభ, యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి అభినందించారు.

కంప్యూటర్లు బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడేలా లయన్స్ క్లబ్ హనుమాన్ జంక్షన్, తేలప్రోలు సంయుక్త ఆధ్వర్యంలో కంప్యూటర్లను ప్రిన్సిపాల్ రామచంద్రరావుకు లయన్స్ గవర్నర్ వివిపిఎస్ ఆంజనేయులు, దాతలు మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎమ్‌డి లయన్ పంచకర్ల రమేష్ చక్రవర్తి, లయన్ మోదుగు భానుసుందర్ కుమార్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, పాలిటెక్నిక్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మరమ్మతులు ప్రారంభం

ప్రజాశక్తి-పామర్రు:స్థానిక మండల పరిషత్ కార్యాలయం మరమ్మత్తు పనులను 25 లక్షల రూపాయలతో చేపట్టనున్నట్లు ఎంపీడీవో కే.జ్యోతి మంగళవారం తెలిపారు. ఈ మేరకు 15వ ఫైనాన్స్ నిధుల నుండి వచ్చిన నిధులతో మంగళవారం భూమిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్ తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్.ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, అరుమాళ్ల రమాదేవి, ఎంపీటీసీలు రత్నకుమారి,అస్మాతుల్ల, ఏఇ. రామారావు, కార్యాలయ సిబంది పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లో లోక్ అదాలత్

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ న్యాయస్థానంలో సెప్టెంబర్ 13వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికారిక సంస్థ చైర్మన్ మరియు జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాసు కోర్టు న్యాయమూర్తి స్వర్ణలత వోల్గా మార్క ఒక ప్రకటనలో తెలిపారు. రాజీమార్గమే రాజమార్గం ధ్యేయంగా నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ద్వారా రాజి పడదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మరియు అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

మాజీ ఎంఎల్ఎ నివాళి

ప్రజాశక్తి-పామర్రు: పామర్రు శివారు చెన్నువానిపురంలో వైసిపికి చెందిన కార్యకర్త పులి సురేష్ అనారోగ్యం కారణంతో మృతిచెందాడు. ఆయన భౌతికఖాయాన్ని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మంగళవారం సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, పామర్రు పట్టణ పార్టీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రజాశక్తి-పామర్రు: 186వ అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మంగళవారం స్థానిక ఎన్టీఆర్ ఫోటో స్టూడియోలో ఘనంగా జరిగాయి. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాకస్ మండే డాగ్యూరే చిత్రపటానికి పామర్రు మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు నూతలపాటి త్రివిక్రమ రావు(ఎన్టీఆర్) ఆధ్వర్యంలో కొంత కాలముగా అనారోగ్యముతో బాధపడుతున్న మన్నె రమేష్ అనే వీడియో గ్రాఫర్ కు అసోసియేషన్ తరుపున 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు జె.రాజ్ కుమార్, ప్రకాష్, చంటి, నాగరాజు,శివ, ప్రసాద్, శేషు, రమేష్, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో...

ఉయ్యూరు: ఉయ్యూరు ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రప 0చ ఫోటోగ్రఫీ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కెమెరా సష్టికర్త డ్యాంగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యూనియన్ అధ్యక్షుడు భాస్కర్, సెక్రటరీ రమేశ్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు రాంబాబు, త్రినాధ్, ఇద్రీస్, భాషా, జేజీరావు, రామారావు, కోటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే నా ఎజెండా : రాము

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ పరిధిలోని రైతాంగ అభ్యున్నతే ఎజెండాగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలం గుంటాకోడూరు, మోటూరు వ్యవసాయ పరపతి సహకార సంఘాల నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటాకోడూరు సహకార సంఘం చైర్మన్ గా మెరుగుమాల బసవ పూర్ణయ్య, మోటూరు సంఘ చైర్మన్ గా చీకటి శేషగిరిరావు, డైరెక్టర్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం కమిటీ చైర్మన్లు బసవపూర్ణయ్య ,చీకటి శేషగిరిరావు, గుంట కోడూరు డైరెక్టర్లు బసవయ్య, అంగడాల వెంకటేశ్వరరావు, మోటూరు సంఘ డైరెక్టర్లు దుంపల వెంకట నరసింహారావు, పంతగాని నరసింహారావులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావి వెంకటేశ్వరరావు, పిన్నమనేని బాబ్జి, బూరగడ్డ శ్రీకాంత్, చాట్రగడ్డ రవికుమార్ పాల్గొన్నారు.



మొవ్వ పిఎసిఎస్‌లకు పాలక మండళ్లు ఏర్పాటు

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలంలో గల తొమ్మిది ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలకు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సూచనలతో త్రిసభ్య కమిటీతో పాలకమండళ్లను ఏర్పాటు చేశారు. మొవ్వ పిఎసిఎస్ అధ్యక్షునిగా మండవ రత్నగిరి రావు, కోసూరు సొసైటీ అధ్యక్షునిగా దళపతిరావు సురేష్ రాజు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయ్యంకి సొసైటీ అధ్యక్షుడిగా రాజులపాటి పెద్ద మస్తాన్‌రావు, కాజ సొసైటీ అధ్యక్షునిగా యార్లగడ్డ రామచంద్, కూచిపూడి సొసైటీ అధ్యక్షురాలుగా దామెర్ల పుష్పవతి, మొవ్వపాలెం సొసైటీ అధ్యక్షునిగా కొనకళ్ల ఏసుబాబు, చినముత్తేవి సొసైటీ అధ్యక్షునిగా కొసరాజు ప్రకాష్ మాధుర్, గూడూరు కేడీసీసీ బ్యాంక్ పరిధిలోని నిడుమోలు సొసైటీ అధ్యక్షునిగా కొండపల్లి ఆత్రేయ, అవురుపూడి సొసైటీ అధ్యక్షునిగావీర్లనరేష్ బాధ్యతలు చేపట్టారు. వీరందరినీ పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రామలింగేశ్వర రావు, విరంకి తులసీదాస్‌లతో పాటు స్థానిక నాయకులు అభినందించారు.

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆలిండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ పేర్కొన్నారు . మంగళవారం బుట్టాయిపేట మహాత్మ జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో కృష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఎనిమిదో మహాసభ జరిగింది. ఈ సభకు జిల్లా యూనియన్ అధ్యక్షులు షేక్ బాజీ అధ్యక్షత వహించారు. అహ్మద్ మాట్లాడుతూ మోటార్ వెహికల్ అమెండ్మెంట్ యాక్ట్ వచ్చిన తర్వాత పోలీస్ అధికారులు ఆటోలపై విధించే పెనాల్టీ వంద రూపాయలు నుంచి 500 రూపాయల వరకు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. డీజిల్, పెట్రోలియం ఉత్పత్తులు జిఎస్టి పరిధిలోకి తీసుకొస్తే ఆయిల్ ధరలు తగ్గి ఆటో కార్మికులకు కొంత ఉపశమనం లభించే అవకాశం

ఉన్నందున ప్రభుత్వ ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 21 తక్షణమే రద్దు చేయాలని పిలుపునిచ్చారు. కేరళ తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరి విశ్రాంత ఆటో కార్మికులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా ఆటో కార్మికుల ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు . ప్రతి ఆటో కార్మికుడికి ప్రభుత్వం సంవత్సరానికి రూ.25 వేలు జీవన భృతిగా ఇవ్వాలన్నారు. మహా సభ అనంతరం కృష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా షేక్ బాజీ, ఉపాధ్యక్షులుగా ఆకునూరి వెంకటేశ్వరరావు, దోనెపూడి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మద్రాపు పోలినాయుడు, సహాయ కార్యదర్శిలుగా బెల్లంకొండ నాగరాజు, కోన నాగరాజు కోశాధికారిగా చింతలపూడి వీరకుమార్, మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మద్రపు పోలినాయుడు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్లం వెంకటేశ్వరావు, జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం నగర కన్వీనర్ చిరువోలు జయరావు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో అప్రమత్తంగా : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: కృష్ణా నదికి మరోసారి వరద తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా పని చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. మంగళవారం అవనిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గుల్లల మోద, కొత్తపాలెం, విశ్వనాథపల్లి, పిట్టలంక, లింగన్నకోడు, కోడూరు, ఉల్లిపాలెం, ఉత్తర చిరువోలు లంక, అయోధ్య, అవుట్ పాల్ స్లూయిజ్‌ల వద్ద వరద సమయంలో సముద్రంలో నుంచి వరద నీరు డ్రైనేజీల ద్వారా ఎగువకు రాకుండా అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల వర్షాలకు 35 చోట్ల పంట కాలువల గట్లు దెబ్బతినగా మరమ్మత్తులకు అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు, ఇరిగేషన్ డ్రైనేజీ ఆర్అండ్‌బి పంచాయతీరాజ్ శాఖల డిఈఈలు బిబిఎస్ గణపతి, జే బాబు నాయక్, ఎం రమేష్, పగడాల సురేష్ బాబు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్మృతివనం కార్మికులకు బకాయిలు చెల్లించాలి

- సిఐటియు నాయకుల డిమాండ్
- కార్మికులతో నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ

అంబేద్కర్ స్మృతివనం నిర్వహణకు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని, స్మృతి వనంలో పనిచేసే కార్మికులకు బకాయిలు చెల్లించాలి చెల్లించాలని సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.దుర్గారావు, యం.బాబురావు డిమాండ్ చేశారు. విజయవాడ నగరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతి వనంలో పనిచేసే కార్మికులతో సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ శ్రీశ్రీ భవన్‌లో మంగళవారం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 11 మందితో ఏర్పాటైంది. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా పి.సునీత, పి.మేరీ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా సి.హెచ్ మల్లిక, పి.సత్యవతి, సహాయ కార్యదర్శులుగా ఎం.సుజాత, కె. ధనలక్ష్మి, కోశాధికారిగా ఎం.దీపిక.కమిటీ సభ్యులుగా పి.విజయ కుమారి, కె.అనుష, లాము తేరోజమ్మ, ఎస్.కె జహేంద్రను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కె.దుర్గారావు, యం.బాబురావు నూతనంగా ఏర్పడిన కమిటీకి అభినందనలు తెలిపి మాట్లాడారు. ఎనిమిది మాసాల కార్మికుల వేతన బకాయిలను వెంటనే సదరు కాంట్రాక్టర్ చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నగరానికి నడిబొడ్డున, రాష్ట్రానికే ఐకాన్‌గా ఉన్న అంబేద్కర్ స్మృతి వనంను నిర్లక్ష్యం చేయకుండా పర్యవేక్షణ, అభివృద్ధి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాపకాలను, దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి, రాబోయే తరాలకు తెలియజేసే విధంగా తీర్చిదిద్దాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికుల కు బకాయి పడిన వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని కోరారు

చందర్లపాడు ఎస్ఐకు ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాశక్తి-చందర్లపాడు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన చందర్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.దుర్గ మహేశ్వరరావు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, డిసిపి సరిత చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకన్నారు. ఈ సందర్భంగా నందిగామ డివిజన్ ఏసీపీ తిలక్రూరల్ సిఐ చవాన్, పట్టణ సిఐ వైవిఎల్ నాయుడు చందర్లపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది దుర్గ మహేశ్వరరావును అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దుర్గా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంరక్షణే తన బాధ్యతగా ఎప్పుడు ఆలోచన విధానం కలిగి ఉంటానని తెలిపారు. చట్టపరమైనటువంటి చర్యల్లో భాగంగా ఉన్నతాధికారులు తనకు ఏ పని అప్పు చెప్పినా సమాజ శ్రేయస్సు కోసం నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం
ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ శైలేష్

ప్రజాశక్తి-గంపలగూడెం

ఎస్‌బిఐ సేవలను వినియోగించుకుని గ్రామీణ ప్రాంత కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని జనరల్ మేనేజర్ శైలేష్ (అమరావతి) కుమార్ కోరారు. గంపలగూడెం బ్రాంచ్ మేనేజర్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఖాతాదారులకు అవగాహన సదస్సు స్థానిక సాయిబాబా కళ్యాణమండపంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శైలేష్ మాట్లాడుతూ ప్రధానంగా సైబర్ నేరాలపై ప్రతి ఖాతాదారుడు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం జన్ ధన్ ఖాతాల కేవైసీ (గుర్తింపు ప్రక్రియ), క్రొత్త జన్ ధన్ కార్డులు తెరిచే విధానం, ప్రధానమంత్రి ఆర్థిక స్వావలంబన పథకాల నమోదు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి తదితర పథకాలపై వివరించారు. కార్యక్రమంలో తిరువూరు తో పాటు పలు శాఖల అధికారులు, తాశీల్దార్ రాజకుమారి, ఎస్సై ఎస్ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు రేగళ్ల వీరారెడ్డి, కే సత్యం బాబు పాల్గొన్నారు.

సరిహద్దు ప్రాంతాల్లో 'స్త్రీశక్తి' అమలు చేయండి : వైసిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆడపడుచులకు అందడంలేదని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఆంధ్ర పరిధిలో ఉన్న గ్రామాలకు స్త్రీ శక్తి పథకం అమలు చేయాలని తెలిపారు. కేవలం 10, 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సరిహద్దు గ్రామీణ ప్రాంతాలకు స్త్రీ శక్తి పథకం అమలు చేయకపోవడం దారుణమని, ప్రభుత్వం పునరాలోచించి రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు ఈ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎలీషాకు పురస్కారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేతనకొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా సామాజిక రంగంలో విశేష కృషి చేసిన గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మొగులూరి ఎలీషాను సన్మానించి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సుందరయ్య కరకట్ట గండ్లు పూడ్చకుంటే ఆందోళన : సిపిఎం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఖాజీమాన్యం సుందరయ్య కరకట్ట గండ్లు పూడ్చాలని సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఇబ్రహీంపట్నం ఖాజీమాన్యం సుందరయ్య కరకట్ట గండ్లు పడటంతో ఖాజమాన్యం ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారని తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, 15వ వార్డు కౌన్సిలర్ తక్షణమే స్పందించి గండ్లు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఖాజీమాన్యం సుందరయ్య కరకట్ట ప్రజల్ని సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

సొసైటీలను బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే వసంత

ప్రజాశక్తి-మైలవరం

సొసైటీలను ఆర్థికంగా బలోపేతం చేయాలని స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని చంద్రగూడెం, పుల్లూరు సొసైటీ త్రిసభ్య కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ రైతు శ్రేయస్సు ప్రధాన ధ్యేయంగా త్రిసభ్య కమిటీ సభ్యులు సేవలందించాలని అన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల తహశీల్దార్ తనిఖీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండలంలో పలుచోట్ల తహశీల్దార్ జె.సుశీలాదేవి మంగళవారం పర్యటించారు. మద్దులపర్వ గ్రామంలో కృష్ణమాచారి ఇంటివద్ద ఉన్న వరద నీటిని పంచాయితీ సిబ్బందితో డ్రైనేజ్ కాలువల ద్వారా పంపించి బ్లీచింగ్ చేయించారు. రుద్రవరం గ్రామంలో రేషన్ షాపులలను పరిశీలించారు. నరుకుళ్లపాడు , కుదప, కునపరాజుపర్వలో వాగులు, చెరువులు, ఎన్.ఎస్.పి కాలువలను రైతులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం రైతులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ లైన్‌మన్ శ్రీనివాసరావుకు సన్మానం

ప్రజాశక్తి-మైలవరం

ఉత్తమ లైన్‌మెన్ అవార్డు గ్రహీత దర్శి శ్రీనివాసరావును విద్యుత్ సిబ్బంది మంగళవారం సత్కరించారు. ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన ఉత్తమ సేవా పురస్కారాన్ని విద్యుత్ శాఖ, జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా గణపవరం సెక్షన్ వెల్వడం లైన్‌మెన్ శ్రీనివాసరావు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును ఎఇ రామమోహనారావు అభినందించి, దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్లు జె.అనిల్ కుమార్, జె.శివరాం నరేష్, సుందర్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే రాజగోపాల్ పర్యటన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని ఆర్టీసీ కాలనీ, కాకాని నగర్ పరిసర ప్రాంతాలు ఇటీవల వరద ముంపుకు గురైన నేపథ్యంలో శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ వరద ముంపు కారణంగా దెబ్బతిన్న పైప్‌లైన్లను యుద్ధప్రాతిపదికన రెండు రోజుల్లో పునర్నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వరద ముప్పు ఉంటే వెంటనే ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ తులసి కష్ణారావు, నాయకులు ముల్లంగి రామకష్ణారెడ్డి, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకష్ణ, నకిరకంటి వెంకట్, పూసల పుల్లారావు, యామర్తి బోస్ యాదవ్, గింజుపల్లి కష్ణ, గడ్డం రాంబాబు, పాల్గొన్నారు.

రహదారి సమస్యను పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-మైలవరం

అధ్వానంగా ఉన్న రహదారి నిర్మాణం చేపట్టాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం వెల్వడం, గణపవరం, చంద్రాల గ్రామస్తులతో కలిసి స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఇటీవల అధ్వానంగా ఉన్న రహదారిపై ప్రమాదాలు జరగటంతో పలువురు మృత్యువాత పడ్డారు. దీంతో గ్రామస్తులు సిపిఎం నాయకులతో కలిసి ధర్నా చేపట్టారు. అధికారులు స్పందించాలని, రహదారికి వెంటనే మరమ్మతులు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. అనేకసార్లు సమస్యను అధికారుల దష్టికి తీసుకువెళ్లినా నేటికీ పరిష్కారం కాలేదన్నారు. సమస్యను అధికారులకు తెలియజేయాలని ఆందోళన కార్యక్రమం చేస్తుంటే సిపిఎం నాయకులపై కేసులు పెట్టించటం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అధ్వానంగా ఉన్న రహదారి నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అప్పారావు, అడిషనల్ చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోజా కుమారిలు సంఘటన స్థలానికి చేరుకొని నాయకులతో మాట్లాడారు. రహదారి నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు పిలిచామని తెలపడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఇస్సాక్, నాయకులు విజయ్, సురేష్, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, అనిల్ కుమార్, శివ ప్రసాద్, పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ విజేత గన్నవరం-1

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వేల కోట్ల రూపాయలు వ్యయం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు చెప్పారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.ఆర్ కిషోర్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా జరుగుతున్న గన్నవరం నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ఫైనల్ కు జరిగిన పోటీలో గన్నవరం-1 జట్టు, నిడమానూరు జట్టు నువ్వా నేనా అన్నట్టుగా తలపడ్డాయి. హెూరాహెూరీగా జరిగిన ఈ మ్యాచ్లో చివరకు నిడమానూరు జట్టుపై గన్నవరం-1 జట్టు విజయం సాధించింది. రెండవ స్థానంలో నిడమానూరు జట్టు నిలిచింది. మూడవ స్థానంలో గన్నవరం-2 జట్టు, 4వ స్థానంలో కేసరపల్లి జట్టు నిలిచాయి. మొదటి స్థానంలో నిలిచిన గన్నవరం వన్ జట్టుకు పదివేల రూపాయలు నగదు రివార్డు, షీల్డ్ మాణిక్యాలరావు చేతుల మీదుగా అందజేశారు. రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు ఆరువేల రూపాయలు నగదు, షీల్డ్ అందించారు. మూడవ స్థానంలో జట్టుకు 3వేలు నగదు, షీల్డ్ ఇచ్చారు. నాలుగవ స్థానంలో నిలిచిన జట్టుకు రెండు వేల నగదు, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ.. క్రీడల్లో రాణిస్తే జాతీయస్థాయి రాష్ట్రస్థాయి గుర్తింపు లభిస్తుందని, ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి మార్గం సుగమం అవుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని, వారందరినీ బయటకు తీసుకురావడానికి

గన్నవరం-1 జట్టుకు షీల్డ్ అందజేస్తున్న మాణిక్యాలరావు

ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గన్నవరం అంటేనే రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతమే కాకుండా క్రీడాకారులకు పుట్టిల్లు వంటిదని తనకు తెలుసు అన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సహిస్తున్న కె.వి.ఆర్ కిషోర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, రిటైర్డ్ పిడి టిఎస్ఆర్కే ప్రసాద్, లాయర్ వెంకయ్య, ముక్కామల సుబ్బారావు, బాబురావు, ఎం ఎన్ చౌదరి, జగదీశ్వరరావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. చివరిగా కె.వి.ఆర్ కిషోర్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

చల్లపల్లిలో 312 పింఛన్లు తొలగింపు

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండలంలో 312 సామాజిక భద్రత పింఛన్లను తొలగించినట్లు ఎంపీడీవో ఏవి రమణ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ సదరన్ క్యాంపుల్లో నకిలీ సర్టిఫికెట్లు తీసుకొచ్చి దొంగ పింఛన్లు పొందుతున్నారని ఆరోపణపై ప్రభుత్వం ప్రత్యేక వైద్య అధికారుల బందాల ద్వారా తనిఖీల అనంతరం పింఛన్లు తొలగించినట్లు తెలిపారు. తొలగింపులో మార్పులు, తనిఖీల్లో పొరపాటు జరిగితే ఎంపీడీవోకు అర్జీ దాఖలు చేసుకుని తమ వైకల్యాన్ని నిరూపించుకునేలా ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. చల్లపల్లి మండలంలో తనిఖీ చేసిన 406 పింఛన్లలో 70 మంది పింఛన్దారులను వద్ధాప్య పెన్షన్కు, 24 మందిని వికలాంగ పింఛన్లకు మార్పు చేయగా 312 మంది పింఛన్లు పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. లక్ష్మీపురం మూడు సచివాలయాల్లో 100, చల్లపల్లిలో 49, మంగళాపురంలో 48, మాజేరులో 39, పాగోలులో 14, నడకదురులో 31, పొరిటిగడ్డలో 5, యార్లగడ్డలో 11, ఆముదారులంకలో 4 పింఛన్లు తొలగించినట్లు చెప్పారు.

పింఛన్లు తొలగిస్తే ఉద్యమిస్తాం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

వికలాంగులకు రీ వెరిఫికేషన్ పెట్టి పెన్షన్ నిలిపివేస్తుండడంపై సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. కృష్ణాజిల్లాలో ఇప్పుటి వరకు 3987 మంది దివ్యాంగులకు నోటీసులు అందజేశారు. రీ వెరిఫికేషన్ పేరుతో అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ తొలగిస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎం.సత్యనారాయణ తెలిపారు. అర్హుల పింఛన్లు తొలగిస్తే ఉద్యమిస్తామని, అన్ని అర్హతలు ఉండి పెన్షన్ కోల్పోతున్నామని బాధపడే దివ్యాంగులు 9291902360 నెంబర్కి కాల్ చేసి సంప్రదించవచ్చు అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కృష్ణాజిల్లా కమిటీ ఈ సమస్యపై పోరాడుతుందన్నారు.

తిరుమల వరకూ ఉచిత ప్రయాణం

ఆర్టిసి చైర్మన్ నారాయణరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ: మహిళలు ఉచిత బస్సులో తిరుమల కొండపై వరకు వెళ్లవచ్చునని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని ఆర్టీసీ బస్టాండ్ను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఆర్టిసి రీజినల్ మేనేజర్ కె వెంకటేశ్వర్లతో కలిసి నారాయణరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల కొండపైకి వెళ్లేందుకు ఘాట్ రోడ్డు కావడంతో సిట్టింగ్ వరకే అనుమతించినట్లు స్పష్టం చేశారు ఈ సందర్భంగా బస్టాండ్లో బస్సులో మహిళా ప్రయాణికులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు మహిళలకు ఉచిత ప్రయాణ టికెట్లు అందజేశారు బస్టాండ్ లో మహిళల పురుషుల మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రారంభించిన శ్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి మహిళల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు రాష్ట్రంలో ఈ నెల 16వ తేదీ పది లక్షల మంది, 17వ తేదీ 15 లక్షల మంది, 18 వ తేదీ 18 లక్షల మంది ఉచిత బస్సు ప్రయాణం చేశారని ఈ పథకం ద్వారా మహిళలకు రోజుకు 6 కోట్ల 30 లక్షల లబ్ధి కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, పీసీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,

అవనిగడ్డలో ప్రయాణికులతో మాట్లాడుతున్న కొనకళ్ల

మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ వచ్చు కృష్ణకుమారి, తలసీల స్వర్ణలత పాల్గొన్నారు.

చల్లపల్లి బస్టాండును సందర్శించిన కొనకళ్ల

ప్రజాశక్తి-చల్లపల్లి: శ్రీ శక్తి పథకంపై మహిళల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మంగళవారం చల్లపల్లి బస్టాండ్ను సందర్శించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిఎం హనుమంతరావు తో కలిసి చల్లపల్లి వచ్చిన కొనక బస్టాండ్ లో ఉన్న మహిళలు, కళాశాల యువతలతో మాట్లాడి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఎలా ఉందంటూ వివరాలు అడిగారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఉచిత బస్సు ప్రయాణం పై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాంబాబు, సర్పంచ్ పైడి పాముల కష్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపిటిసి సభ్యులు పైడిపాముల సప్న తదితరులు పాల్గొన్నారు.

ఎండిఒకు ఘన సన్మానం

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను

పురస్కరించుకుని ఘంటసాల మండల పరిషత్ అభివద్ధి అధికారి సుబ్బారావుకు ప్రభుత్వం ఉత్తమ ప్రశంసాపత్రాన్ని ఇచ్చిన సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఆయనను డిప్యూటీ ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎస్పీ ఆర్.గంగాధర్ రావు చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం అందుకోవటం సంతోషించదగ్గ విషయమన్నారు.

రైతులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు: వ్యవసాయ రంగంలో పిఎసిఎస్ లు రైతులకు ఆర్థిక సహాయం సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కోడూరు కెడిసిసి బ్యాంక్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం లింగారెడ్డిపాలెం పిఎసిఎస్ వద్ద చైర్మన్ కోట సుబ్బారావు చేతుల మీదగా రూ 18.60 లక్షలు రుణాల చెక్కులు రైతులకు అందించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిఎసిఎస్ చైర్మన్ కోట సుబ్బారావు దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గా, యర్రంశెట్టి దామోదర్రావు, సూపర్వైజర్ పూర్ణచంద్రరావు, బ్యాంక్ సీఈవో చిట్టిప్రోలు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి : జెసి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. మంగళవారం తోట్లవల్లూరు కష్ణా నది పాయ వద్ద అధికారులతో వరదల గురించి చర్చించారు. ఎగువ నుంచి కష్ణానదికి భారీగా వరద వస్తున్న తరుణంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండి విధులు సక్రమంగా నిర్వహించి ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాలని అన్నారు. చేపల పట్టడానికి, నదిలో ఈతకు ఎవరో దిక్కకుండా అధికారులంతా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాటు పడవల యజమానులతో చర్చించి, పడవలలో లైఫ్ జాకెట్లు, ఇంజన్ పరిస్థితి బాగుందా లేదా చూసుకున్న తర్వాతనే పడవలను నదిలో నడపాలని తెలిపారు. ఆయా శాఖల

తోట్లవల్లూరులో పర్యటిస్తున్న జెసి గీతాంజలి శర్మ

అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించవలసిన కర్తవ్యాలను వివరించారు. లంక గ్రామాలలోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందుగానే నది ఇవతలి వైపుకు తరలించాలని ఆదేశాలిచ్చారు. మా బుధవారానికి 7 లక్షల క్యూసెక్కుల వరకు వరదనీరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తాసిల్దార్ కుసుమకుమారి,ఉయ్యూరు ఆర్డిఓ హేలా షారోన్, పశు వైద్యాధికారి జె. ప్రకాష్ బాబు, ఎంపీడీవో రవికాంత్, పీహెచ్సీ వైద్యాధికారిణి సాయి ప్రసన్న, ఈవోపీఆర్డి వెంకటేశ్వరమ్మ,వ్యవసాయ శాఖ అధికారిణి శ్రీదేవి, ఇరిగేషన్ ఆర్ సి సతీష్, ఎలక్ట్రికల్ ఏఈ దేవదాసు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: లంకపల్లి, ఐనపూరు లంక గ్రామాల్లో జెసి గీతాంజలి శర్మ పర్యటించారు. వరద నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి షారోన్, తాసిల్దార్ నవీన్ పాల్గొన్నారు.

మంతెనకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాల సమన్వయకర్తగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజును అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు ఎన్ఆర్ఐ బోబ్బా గోవర్ధన్ మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు తెలిపారు.

పార్టీ అభ్యున్నతి కోసం మంతెన సత్యనారాయణ రాజు చేసిన కృషి కారణంగానే నేడు ఆయకు ముఖ్యమంత్రి కార్యాలయాల సమన్వయకర్త పదవి వరించిందని, ఆయన మరిన్ని విజయాలు సాధించాలని గోవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రాజును శాలువాతో సత్కరించినట్లు చెప్పారు.

సేవల్లో ఆదర్శం వెంకట కృష్ణారావు

ప్రజాశక్తి-ఘంటసాల: మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు సామాజిక సేవలు ఆదర్శనీయమని ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ బాబు అన్నారు. మంగళవారం వెంకటకష్ణారావు శతజయంతి మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్కు ఘంటసాల వారసత్వ సంపద జ్ఞాపికను అందజేశారు.

ఈ మహెూత్సవ కార్యక్రమానికి జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ను ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ బాబు కూటమి నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ప్రతినిధి కొండపల్లి రామకృష్ణ, సర్పంచి బి.వెంకటేశ్వరమ్మ, కూటమి నాయకులు మండలి వెంకట్రామ్(రాజా), బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్, గొర్రెపాటి సురేష్, కాకుమాని రంగారావు, గొర్రెపాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవీనభార్గవికి డాక్టరేట్

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఒకటో వార్డుకు చెందిన రేపల్లె మాధవరావు వీర కుమారి దంపతుల పెద్ద కుమార్తె నవీన భార్గవికి ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పట్టా పొందినట్లు భార్గవి తండ్రి మాధవరావు తెలిపారు.

2024లో ఉస్మానియా యూనివర్సిటీలో సీనియర్ ప్రొఫెసర్ యేసురత్నం మార్గదర్శకత్వంలో ఫ్యాట్ కంట్రోల్ పనితీరును మెరుగుపరచడానికి లోవా నిరోధక నియంత్రణ వ్యవస్థ విశ్లేషణ అంశంపై పిహెచ్డి పట్టభద్రులై డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇస్రో చైర్మన్ నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ చేతులు మీదుగా భార్గవి పిహెచ్డి పట్టా అందుకున్నట్లు తెలిపారు.

ఆరాధనోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు ఆరాధనోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమైనాయి. తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు పైడిపాటి రామదేవ్ అధ్యక్షతన ప్రారంభ సభ నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది సాహితీ మిత్రులు అధ్యక్షులు మాట్లాడుతూ ఆదిభట్ల నారాయణదాసు సంగీత సాహిత్యాలు సరితూచిన త్రాసు అన్న శ్రీశ్రీ మాటలను గుర్తు చేసుకున్నారు. సాహిత్య అభిమాని

ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఏలూరు వాస్తవ్యులు సప్పా భారతి భాగవతారిణి గారిచే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం హరికథ అత్యంత అద్భుతంగా గానం చేశారు. వాయులీనం డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి విజయవాడ, మృదంగం భీమవరం వాస్తవ్యులు కాపవరపు సుబ్బారావు వాద్య సహకారం అందించారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణం ప్రారంభించాలి

● సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

గొల్లపాలెం గట్టు కొండప్రాంత నివాసితుల రక్షణార్థం తక్షణమే రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు విఎంసి అధికారులను విజ్ఞప్తి చేశారు. మంగళవారం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ బి సత్యబాబు పర్యటించారు. వర్షాల కారణంగా నూకాలమ్మ గుడి వీధి కొండపైన చెట్టుకొమ్మలు విరిగిపడి ఇంటి రేకులు దెబ్బతిన్న క్రమంలో సమస్య పరిష్కారం కోసం వియంసి అధికారుల దష్టికి తీసుకెళ్లినట్లు డివిజన్ ప్రజలకు తెలియజేశారు. ఇక డివిజన్లో రిటైనింగ్ వాల్ నిర్మాణాలకోసం మంజూరైన అభివద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలని పబ్లిక్ గ్రీవెన్స్ సెల్‌లో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కొండ ప్రాంతం నివాసాలపై ప్రమాదంగా మారిన చెట్టుకొమ్మలు తొలగించాలని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనలో స్థానిక అభివద్ధి కమిటీ నాయకులు పి.రాజు, బాలు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో మంత్రి సవిత

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడలోని రాణిగారితోట బాలాజీ నగర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు. అక్కడ భోజనం చేస్తున్నవారితో మంత్రి సవిత కొద్దిసేపు ముచ్చటించారు. సామాన్యురాలిలా తాను కూడా లైన్‌లో నిల్చొని, రూ.5ల టోకెన్ తీసుకుని భోజనం చేశారు. తనతో పాటు భోజనం చేస్తున్న వారిని పేరు పేరునా అప్యాయంగా పలుకరించారు. భోజనం ఎలాగుంది... ఏం చేస్తున్నారు.. ఎక్కడి నుంచి వచ్చారు...? అంటూ కుశల ప్రశ్నలు వేశారు. అందుకు అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్నవారంతా సంతప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు అన్న క్యాంటీన్ సందర్శనకు వచ్చిన మంత్రి సవిత పరిసరాలను, పాత్రలు శుభ్రం చేసే గదిని పరిశీలించారు. అన్న క్యాంటీన్ ను, ఎప్పటికప్పుడు ఆహార పదార్థాల పాత్రలను, ప్లేట్లను శుభ్రం చేస్తున్న సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. పేదలకు, కార్మికులకు రూ.5లకే భోజనం అందించాలన్న సీఎం చంద్రబాబు లక్ష్య సాధనలో భాగమైన సిబ్బంది సేవలను కొనియాడారు. మంత్రి సవిత వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

● మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి, కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్/విజయవాడ

ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టుకొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటుందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ.. లోటుపాట్లు ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్‌వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్‌లను సత్కరించారు.

మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి, కలెక్టర్ లక్ష్మీశ నుండి జ్ఞాపిక, సత్కారం అందుకుంటున్న ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్ ఎ.రామచంద్రరావు

కౌలు రైతులకు అరకొర రుణాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరికి ఇచ్చిన మొత్తంలో కూడా రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు నిరాకరించాయి. ఒక్కొక్కరికి రూ. 50 వేలు మాత్రమే రుణం మంజూరు చేస్తామని, వీటికి గతంలో ఎప్పుడు లేని విధంగా షూరిటీ ఇవ్వాలని బ్యాంకు అధికారులు చెప్పడంతో కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలా కొర్రీలు పెట్టడంతో జిల్లాలో సిసిఆర్‌సి కార్డులున్న అత్యధిక మంది కౌలు రైతులు బ్యాంకు రుణాలకు నోచుకోవడంలేదు.

ప్రయివేటు అప్పుల భారం !

బ్యాంకుల్లో పంట రుణాలకు స్వల్పంగా నూటికి 0.40 పైసలు మాత్రమే వడ్డీ. అయితే బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో కౌలు రైతులు ప్రయివేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకోవాల్సి వస్తోంది. నూటికి రూ. 3 వరకు వడ్డీలు చెల్లించాల్సి రావడంతో అప్పులకు వడ్డీలు పెరిగిపోయి కౌలు చెల్లించగా, మిగిలిన పంటలో అత్యధికం వ్యాపారుల అప్పు తీర్చడానికి సరిపోతోంది. ఈ క్రమంలోనే కౌలు వ్యవసాయంలో రెక్కలు కష్టం మిగలడం లేదని, అప్పులపాలవుతున్నామని కౌలు రైతులు వాపోతున్నారు.

సృజనాత్మక ఆలోచనలకు రైజ్ ఫర్ యు

● కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలు మెరుగుపరచుకునేందుకు, సరికొత్త సృజనాత్మక ఆలోచనలతో ప్రాజెక్టుల రూపకల్పనకు హెచ్‌సీఎల్ సంస్థ రైజ్ ఫర్ యు కార్యక్రమం దోహదపడుతుందని.. ఔత్సాహికులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టర్ జి.లక్ష్మీశను హెచ్‌సీఎల్ సంస్థ ప్రతినిధులు కలిశారు. రైజ్ ఫర్ యూ కార్యక్రమానికి సంబంధించిన విశిష్టతను వివరించారు. 40 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ ఫైనలియర్ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో (9849465427) సంప్రదించవచ్చన్నారు. ఇదేవిధంగా ఈ నెల 12న ఎన్‌టీఆర్ వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో శాండ్ స్పేస్ టెక్నాలజీకు ఎంపికైన అభ్యర్థులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు, మేనేజర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర హోర్డింగ్‌లు తొలగించాలి

● విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ

ప్రమాదకర హోర్డింగ్‌లన తొలగించాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురునానక్ కాలనీ రోడ్, హెచ్‌టీ లైన్ రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ సర్వీస్ రోడ్, రామవరప్పాడు బుడమేరు బ్రిడ్జ్, బావాజీపేట ప్రాంతాల్లో మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకునేందుకు ప్రమాదకరమైన హోర్డింగ్‌లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం జరుగుతున్న భవనాలలో నిలిచిపోయిన వర్షపు నీటిని ఆ భవన యజమానులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రామవరప్పాడు బుడమేరు బ్రిడ్జి నుండి బుడమేరు కాలువను డ్రోన్ సహాయంతో పరిశీలించారు. బుడవేరులో వ్యర్థాలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి బావాజీపేట వద్ద గల అన్న క్యాంటీన్ పరిశీలించారు, రక్షణ ప్రమాణాల కోసం ఏర్పాటుచేసిన కంచెను చూసి అభినందించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్న క్యాంటీన్ ను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ, ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించాలని ఎటువంటి మరమతులున్న వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ సంజయ్ రత్నకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో పర్యటిస్తున్న కమిషనర్

సెమీస్ దశకు బాస్కెట్ బాల్ టోర్నీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహిస్తున్న నేషనల్ ఇన్విటేషనల్ పురుషుల బాస్కెట్ బాల్ పోటీలు కానూరులోని సిద్ధార్థ అకాడమి ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం రెండో రోజు సెమీ ఫైనల్ దశకు చేరుకున్నాయి.కేరళ ఎస్.బి.కాలేజీపై బెంగళూరు క్రీస్ట్ యూనివర్సిటీ టీం 47-69 స్కోరుతో గెలుపొందింది. 10వ మ్యాచ్ పి.బి.ఎస్.సి. జట్టు, చెన్నై ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య జరగగా, ఎస్.ఆర్.ఎం టీమ్ 60- 72 స్కోరుతో నెగ్గింది. పన్నెండో మ్యాచ్ బెంగళూరు జైన్ వర్సిటీ, కేరళ క్రీస్ట్ కాలేజి మధ్య

హెూరాహెూరీగా జరగగా, జైన్ వర్సిటీ టీం స్వల్ప ఆధిక్యత 81-83తో విజయం సాధించింది. చెన్నైకి చెందిన హిందుస్థాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చెన్నైలోని ఎస్ఆర్ఎం వర్సిటీ సెమీ ఫైనల్ దశకు చేరుకున్నాయి. పి.బి. సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, డైరెక్టర్ వేమూరి బాబూరావు, అకడమిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ ఎల్.కె. మోహనరావు, సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు మలినేని రాజయ్య, ఉపాధ్యక్షులు వెల్లంకి నాగభూషణరావు, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శులు నిమ్మగడ్డ లలితప్రసాద్, సూరెడ్డి విష్ణు, కోశాధికారి సూరెడ్డి వెంకటేశ్వరరావు, క్రీడావిభాగాధిపతి డా.బాలకష్ణారెడ్డి తదితరులు క్రీడాకారులను అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.